# మీరు ఇంటర్‌నెట్ యాక్సెస్‌తో ఒక స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నారా?

**మీరు ఏకీకృత చెల్లింపులు ఇంటర్‌ఫేస్ (UPI) వేదికతో డిజిటలైజేషన్ ఉపయోగించవచ్చు**

**ఇంటర్‌నెట్ యాక్సెస్ కలిగిన మొబైల్ ఫోన్ ఉపయోగించి రెండు బ్యాంకు ఖాతాల మధ్య డబ్బు బదిలీ అనుమతినిచ్చే వేదిక**



అయితే ఈ సదుపాయం మీరు ఉపయోగించడానికి

- మీ మొబైల్ నంబర్ మీ బ్యాంకు ఖాతాకు లింక్ అయి ఉండాలి

మరియు

- మీరు ఏ టి ఎమ్ లేదా డెబిట్ కార్డ్ కలిగి ఉండాలి

**మీరు భీమ్ (BHIM). ఆప్ లేదా ఏదైనా బ్యాంక్ ఆప్ లేదా మూడవ పార్టీ ఆప్ ఉపయోగించి ఏకీకృత చెల్లింపులు ఇంటర్‌ఫేస్ (UPI) లావాదేవీలు జరపవచ్చు**

**ఉదాహరణకు, భీమ్ ఆప్ లో ఒక సారి చేయవలసిన నమోదు ప్రక్రియ క్రింద వివరించబడినది**

## ఒక సారి నమోదు ప్రక్రియ

1. భీమ్ ఆప్‌ను డౌన్లోడ్ చేయాలి
2. ఆప్‌ను ఓపెన్ చేసిన తరువాత, పరికరాన్ని నమోదు చేయడానికి ఒక మెసేజ్ బయటికి పంపబడుతుంది
3. ఒక లాగిన్ పాస్ కోడ్‌ను సృష్టించాలి మరియు లాగిన్ అయిన తరువాత బ్యాంక్ అకౌంట్‌ను ఎంచుకోవాలి
4. మీ యొక్క వర్చ్యువల్ చెల్లింపు చిరునామా (VPA) లేదా ఏకీకృత చెల్లింపులు ఇంటర్‌ఫేస్ గుర్తింపు సంఖ్య (upi id) ఈ విధంగా ఉంటుంది మొబైల్ నంబర్@upi
5. మీ UPI pin ను ఈ క్రింది వివరాలు తెలిపి సృష్టించండి
   - ఏ.టి.ఎమ్ కార్డ్ (ATM Card) యొక్క చివరి 6 అంకెలు
   - ఏ.టి.ఎమ్. కార్డ్ (ATM Card) యొక్క గడువు ఉన్న నెల మరియు సంవత్సరం
   - మీ మొబైల్‌లో వచ్చిన OTP నంబర్

- మీ ఏకీకృత చెల్లింపులు ఇంటర్‌ఫేస్ (upi) పిన్ ఉపయోగించి మరియు లబ్ధిదారుని యొక్క వర్చ్యువల్ చెల్లింపు చిరునామా తెలిసుంటే, మీరు ఏ లబ్ధిదారునికి అయిన నిధులు బదిలీ చేయవచ్చు
- లబ్దిదారునికి వర్చ్యువల్ చెల్లింపు చిరునామా లేనట్లు అయితే, మీరు లబ్దిదారుని యొక్క బ్యాంక్ బ్రాంచ్ కోడ్, బ్యాంక్ ఖాతా నెంబర్ ఉపయోగించి నిధులు బదిలీ చేసే అవకాశం కూడా కలదు.

**త్వరిత 24*7 రియల్ టైమ్ బదిలీ**



Design: Anupam Sharma01/17

UPI

**ఆర్థిక సమీకృత మరియు అభివృద్ధి విభాగము**

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

www.rbi.org.in